# మహాజాతర

మన జాతర - మన మేడారం

నమస్తే తెలంగాణ

గురువారం 22 ఫిబ్రవరి 2024 వరంగల్




తల్లుల గద్దెల వద్ద పోటెత్తిన భక్తులు

ప్రతి ఆడబిడ్డా ఒక సమ్మక్కై-శివమూగుతూ.. అమ్మ వార్లను ఆహ్వానిస్తూ.. అడవి అంతటా ఆధ్యాత్మికత అలుముకున్నది.. కొలిచినవారి కొంగుబంగారమై నిలిచే సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో జన ప్రవాహం ఉప్పొంగుతున్నది. వన ఒడిలో ఒదిగిన మేడారంలో ప్రతి చెట్టూ పుట్టా తల్లుల ఆత్మలను ఆలింగనం చేసుకుంటూ తన్మయత్వంలో ముని గితేలుతున్నది. అష్టదిక్కులూ ఏకమై అమ్మలకోసం తరలివస్తున్న భక్తులతో వన వీధులు పులకించిపో తున్నాయి. వాగులు, వంకలు, తోగులు, సెల యేళ్లు, పక్షులు, వనజీవులు, లతల అల్లికలతో పెన వేసుకున్న ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ ప్రతి మదీ పరవశించిపోతున్నది. నిన్నమొన్నటిదాకా ఓ కుగ్రామంలా ఉన్న మేడారం ఇప్పుడు మహానగ రమై వెలిగిపోతుండగా జంపన్న వాగులో భక్తిపారవశ్యం పొంగిపొర్లుతున్నది. కన్నెపల్లి కల్పవల్లి సారలమ్మను భక్తిశ్రద్ధలతో ఆహ్వానించిన వనస్థలి, నేడు సమ్మక్క రాకకోసం కోటి కన్నులతో ఎదురుచూస్తున్నది.

ప్రత్యేక అనుబంధం - IV



సారలమ్మ రాక సందర్భంగా సంప్రదాయ నృత్యం చేస్తున్న ఆదివాసీలు

## వనమేలు తల్లులకు

# జన నీరాజనం

### అష్టదిక్కులూ ఏకమై జనప్రవాహం

మహానగరిని తలపిస్తున్న మేడారం

- జంపన్న వాగులో ఉప్పొంగుతున్న భక్తి పారవశ్యం
- పిల్లాజెల్లతో తరలివస్తున్న కుటుంబాలు
- కొలువుదీరిన సారలమ్మకు ఘనమైన మొక్కులు
- సమ్మక్క రాక కోసం లక్షలాది మంది ఎదురుచూపులు



నీటి కోసం చేతి పంపు వద్ద భక్తులు

## జాతరలో పానీ పాట్లు

- బకెట్లు, క్యాన్లతో భారీగా క్యూ
- బోరింగుల వద్ద కొట్లాటలు

IIలో



## మురుగు దారులు.. ముప్పు తిప్పలు

- రాక పోకలకు భక్తుల అవస్థలు
- అధికారులు పట్టించుకోవాలని విజ్ఞప్తులు

